



# విజయభాను

45వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 12-02-2022 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 123 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## ఘనంగా బొత్స తనయుడు సందీప్ వివాహం

### హాజరైన సిఎం వైఎస్ జగన్ మోహనరెడ్డి దంపతులు



హైదరాబాద్ (విజయభాను న్యూస్) : రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ ఎంపి బొత్స ఝాన్సీలక్ష్మి ల తనయుడు డాక్టర్ లక్ష్మీనారాయణ్ సందీప్ వివాహం మాదాపూర్ హైటెక్ కన్వెన్షన్లో శుక్రవారం ఉదయం అత్యంత ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి దంపతులు హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. వేడుకకు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు కూడా వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## క్రిప్టోపై పన్ను హక్కు, నిషేధించాలా వద్దా నిర్ణయిస్తాం

### ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



క్రిప్టో కరెన్సీ పైన నిషేధం విధిస్తామా లేదా అన్న విషయం తర్వాత వెల్లడిస్తామని, క్రిప్టో పైన పన్ను విధింపు సార్వభౌమ హక్కు అని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం రాజ్యసభలో తెలిపారు. కానీ 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను ఫిబ్రవరి 1వ తేదీన ఆమె ప్రవేశపెట్టిన బడ్జెట్ పైన రాజ్యసభలో శుక్రవారం జరిగిన చర్చకు, ఆమె సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె క్రిప్టో పన్ను అంశాన్ని ప్రస్తావించారు. క్రిప్టో కరెన్సీ ట్రాన్సాక్షన్ ద్వారా వచ్చే లాభాలపై మాత్రమే పన్ను విధిస్తున్నట్లు తెలిపారు. దీనిని చట్టబద్ధం లేదా నిషేధించడానికి ఏం చేయలేదన్నారు క్రిప్టో కరెన్సీ ట్రాన్సాక్షన్స్ చట్టబద్ధమా కాదా అన్న ప్రశ్న తర్వాత అని, ఈ ట్రాన్సాక్షన్స్ ద్వారా పొందే లాభాలపై మాత్రం పన్ను విధిస్తామని నిర్మల తెలిపారు. ఎందుకంటే అది ప్రభుత్వానికి ఉండే సార్వభౌమ హక్కు అన్నారు. క్రిప్టో కరెన్సీపై నిపుణులతో సంప్రదింపులు జరుపుతున్నామని, వారి నుండి అభిప్రాయాలు సేకరించాక నిషేధించాలా వద్దా అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రస్తుతం దానిపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని తెలిపారు.

ఆర్థిక వ్యవస్థలో స్థిరమైన పునరుద్ధరణ లక్ష్యంగా 2022-23 బడ్జెట్‌ను రూపొందించినట్లు నిర్మలమ్మ తెలిపారు. వందేళ్ల స్వాతంత్ర్య భారత్‌ను దృష్టిలో పెట్టుకొని రానున్న పాతికేళ్లకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ పాతికేళ్లు దేశానికి చాలా ముఖ్యమన్నారు. వాటిపై దృష్టి పెట్టకపోతే స్వాతంత్ర్యం వచ్చిన తొలి ఏడు దశాబ్దాల్లో ఎలా ఇబ్బందులు పడ్డామో అలాంటి ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

**పన్ను విధింపు**

ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ప్రయివేటు క్రిప్టో ట్రాన్సాక్షన్స్, లాభాలపై 30 శాతం పన్నును విధిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 2022-23 బడ్జెట్‌లో ఒక ఏడాదిలో రూ.10,000 కంటే ఎక్కువ వర్చువల్ కరెన్సీలకు చెల్లింపులపై 1 శాతం టీడీఎస్ ఉంటుంది.

## పామాయిల్ సాగు ప్రోత్సాహకానికి 11 వేల కోట్లు

### రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ (విజయభాను న్యూస్) : దేశంలో పామాయిల్ సాగు ప్రోత్సాహం కోసం 11 వేల కోట్ల రూపాయలు కేటాయించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ తెలిపారు. రాజ్య సభలో శుక్రవారం వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ దేశంలో వంట నూనెల అందుబాటును విస్తృతం చేసేందుకు నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ - ఆయిల్ పామ్ (ఎన్ఎంఈఓ) పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ప్రపంచంలో అత్యధిక విస్తీర్ణంలో పామాయిల్ సాగు చేస్తున్న దేశాలు ఇండోనేసియా, మలేసియా. దేశంలో 27.99 లక్షల హెక్టార్లు పామాయిల్ సాగుకు అనుకూలంగా ఉన్నట్లు ఇండియన్ కౌన్సిల్ అగ్రికల్చరల్ రీసెర్చి ఆధ్వర్యంలోని కమిటీ అంచనా వేసిందని చెప్పారు. క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి, సాగు విస్తీర్ణం గణనీయంగా పెంచి వంట నూనెల దిగుమతి వలన పడుతున్న భారాన్ని తగ్గించుకునేందుకు ఎన్ఎంఈఓ బృహత్తర కార్యాచరణను అమలు చేస్తోందని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ ధరలలో వచ్చే హెచ్చు తగ్గుదల నుంచి పామాయిల్ రైతులను కాపాడేందుకు వీలుగా గిట్టుబాటు ధర విధానాన్ని ప్రవేశపెట్టినట్లు మంత్రి చెప్పారు.

## ఈడీ దూకుడు..

### మరోసారి విచారణ ఎదుర్కోనున్న సెలబ్రిటీలు



న్యూఢిల్లీ : టాలీవుడ్ డ్రగ్స్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. డ్రగ్స్ కేసు వివరాలు ఇవ్వాలని తాజాగా ఈడీ ఎక్సైజ్ శాఖకు లేఖ రాసింది. ఇప్పటికే పలువురు సినీతారలను విచారించిన ఈడీ బ్యాంక్ ఖాతాల లావాదేవీలను సైతం పరిశీలించిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవలె కేసుకు సంబంధించిన రికార్డులన్నీ ఈడీకి ఇవ్వాలన్న హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో తాజాగా మరోసారి ఈడీ ఎక్సైజ్ శాఖకు లేఖ రాసింది.

ఈ నేపథ్యంలో టాలీవుడ్ సెలబ్రిటీలు మరోసారి ఈడీ విచారణను ఎదుర్కొనే అవకాశం కనిపిస్తుంది. ఈ కేసులో మనీలాండరింగ్ కోణంలోనూ దర్యాప్తు చేయనుంది.

## నగరానికి చేరుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.సమీర్ శర్మ

### ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డా. మల్లిఖార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. సమీర్ శర్మకు శుక్రవారం విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారికిలో కలెక్టర్ తో పాటు జివియంసి కమీషనర్ లక్ష్మీషా, జిల్లా జాయింట్ కలెక్టర్(హౌసింగ్) కల్పన కుమారి, ఆర్డిఓ పెంచల కిషోర్, తదితరులు పాల్గొన్నారు. తదుపరి ప్రధాన కార్యదర్శి విమానాశ్రయం నుండి విశాఖ పోర్టు ట్రస్ట్ అతిథి గృహానికి చేరుకున్నారు.

పోర్టు అతిథి గృహంలో పోర్టు చైర్మన్ కె.రామమోహన రావు, విఎంఆర్డిఎ కమీషనర్ వెంకటరమణా రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్లు ఎం. వేణుగోపాల్ రెడ్డి, అరుణ్ బాబు సాదరంగా స్వాగతం పలికారు.

## నగరం సుందరంగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ నగరం సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. మల్లికార్జున అధికారులను ఆదేశించారు. సుందరీకరణకు సమయం తక్కువగా ఉన్నందు వలన త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రెసిడెంట్ ఫ్లీట్ రివ్యూ-2022, ఈ నెల 21, మిలాన్- 2022 ఈ నెల 25 నుండి వచ్చే నెల 4వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం విమానాశ్రయం, పాత విమానాశ్రయం, ఐఎన్ఎస్ డేగ, విమానాశ్రయాలలోని అంతర్గత రహదారులు, డేగకు అవతలవైపు ఉండే రహదారులు, హెచ్.పి.సి.ఎల్. రహదారులు, సింధియా రహదారులు, కాన్వెంట్ కూడలి, తదితర వాటిని అనువణువునా పరిశీలించారు. విమానాశ్రయంలోని రహదారులు, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. పాత విమానాశ్రయంలోని రహదారులు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రహదారులు మధ్యలో ఉన్న స్పీడ్ బ్రేకర్లు, చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వాటిని సరిచేయాలని విమానాశ్రయం సంచాలకులను ఆదేశించారు. నగరానికి వచ్చే అతిథులకు స్వాగతం పలికేవిధంగా స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయాలని చెప్పగా ఏర్పాటు చేస్తామని ఎయిర్ పోర్ట్ సంచాలకులు చెప్పారు. ఐఎన్ఎస్ డేగ విమానాశ్రయంను పరిశీలించి ఆయన పలు సూచనలు జారీ చేశారు.

ఐఎన్ఎస్ డేగ వైపు ఉండే జాతీయ రహదారులు పరిశీలించి హెచ్ పి సి యల్ రక్షణ గోడకు పెయిటింగ్ వేయాలని ఆదేశించారు. రహదారి వెంబడి డివైడర్ లు, శుభ్రం చేసి రంగులు వేయాలని జాతీయ రహదారి టెక్నికల్ మేనేజర్ పి. మీరా అనూషాను ఆదేశించారు. విద్యుత్ స్తంభాలకు రంగులు, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా చేయాలని పోర్టు అధికారులకు సూచించారు. కూడళ్లలో సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. నడక దారులను హెచ్.పి.సి.ఎల్.లో ఉన్న రహదారులను పరిశీలించి వాటిని శుభ్రం చేసి రంగులు వేయాలని హెచ్పిసిఎల్ అధికారులను ఆదేశించారు. డాక్ యార్డు, సింధియా రహదారులు పరిశీలించి సుందరీకరణకు పలు సూచనలు చేశారు. పోర్టు, కాన్వెంట్ జంక్షన్ కూడలి వద్ద పై వంతెనను సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని పోర్టు అధికారి నారాయణను ఆదేశించారు. విశాఖపట్నం ఘనతను చాటిచెప్పేలా స్వచ్ఛ విశాఖను సుందరంగా తీర్చి దిద్దాలన్నారు. అతిథులు వచ్చే మార్గంలోని రోడ్లను, పక్కనున్న ఫుట్ పాత్ లకు, పార్కులకు అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేయాలన్నారు. రోడ్లకు ఇరువైపులా వున్న గోడలపై అందమైన రంగులు వేసి అందంగా, పరిశుభ్రంగా వుంచాలన్నారు. ఈ పర్యటనలో జివిఎంసి కమిషనర్ లక్ష్మీషా, కెప్టెన్ విఎస్సి రావు, ఆర్డీవో పెంచల కిషోర్, సిఎంఒ శాస్త్రి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రామలింగరాజు, జాతీయ రహదారి టెక్నికల్ మేనేజర్ పి. మీరా అనూష రహదారులు భవనాల శాఖ అధికారులు, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.






# జాతీయ క్రీడల్లో పాల్గొని జిల్లా ఖ్యాతిని పెంపొందించాలి

## సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అధికారి అమిత్ బర్ధార్





శ్రీకాకుళం (విజయభాను న్యూస్) : కోడిరామమూర్తి స్టేడియంలో నెహ్రూయువజన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆటల పోటీలు శుక్రవారం ఉదయం ఘనంగా రంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్ధార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. యువతీయువకులలో పట్టుదల, కృషిపోటీతత్వం ఉంటే మంచి క్రీడాకారులవుతారన్నారు. యువత తలచుకొంటే ఏదైనా సాధించగలరని అన్నారు. జిల్లా నుండి గతంలో కరణం మల్లేశ్వరి, కోడి రామమూర్తి ప్రపంచ స్థాయిలో రాణించి దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకు వచ్చారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని జాతీయ స్థాయి, ప్రపంచ స్థాయి పోటీలలో పాల్గొని జిల్లాకు, దేశానికి మంచి పేరు తేవాలన్నారు. నెహ్రూయువ కేంద్ర కోఆర్డినేటర్ కె.వెంకట ఉజ్వల్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 9 బ్లాకులు ఉన్నాయని ఒక్కొక్క బ్లాక్ కి 4 మండలాలు ఉంటాయని చెప్పారు. జిల్లాలో 400 మంది యూత్ క్లబ్ సభ్యులు ఉన్నారని వారిని మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే ప్రథమ కర్తవ్యమని తెలిపారు. కబాడి, వాలిబాల్, షాట్ పుట్, బ్యాట్మెంటన్,100 మీటర్ల పరుగు పందాలలో పోటీలు నిర్వహిస్తునట్లు ఆయన తెలిపారు. టీమ్ విన్నర్స్ కి ప్రథమ బహుమతిగా గోల్డ్ మెడల్, ద్వితీయ బహుతిగా సిల్వర్ మెడల్ అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. విన్నర్స్ కి సర్టిఫికెట్స్, షీల్డ్స్ ఇచ్చి యువతను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా క్రీడల అధికారి బి. శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడలపై ఆసక్తి ఉన్నవారిని గుర్తించి వారికి మంచి శిక్షణ ఇచ్చి జాతీయ క్రీడాకారులుగా తయారు చేయడమే లక్ష్యమన్నారు.

# ఉగాది నుంచి కొత్త జిల్లాల పాలన

## - సినీ పరిశ్రమ విశాఖవైపు అడుగులు వేయాలి
## - ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయి రెడ్డి



విశాఖపట్నం (విజయభాను న్యూస్): కొత్త జిల్లాల్లో పరిపాలన ఈ ఉగాదికి శుభారంభం కానుందని, ఉగాది నాటికి కొత్త జిల్లాల నుంచి కలెక్టర్లు, ఎస్పీలు కార్యకలాపాలు సాగించాలని సీఎం జగన్ గారు ఆదేశించారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. ఉద్యోగుల విభజన, మౌలిక సౌకర్యాల కల్పన, కొత్త భవనాల నిర్మాణానికి చురుగ్గా ఏర్పాట్లు సాగుతున్నాయని అన్నారు. ఇప్పుడున్న జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో కొత్త జిల్లాలలో పరిపాలన సాగించనున్నారని,వారి అనుభవం కొత్త జిల్లాలకు ఉపయోగపడుతుందని అన్నారు.

సినీ పరిశ్రమ విశాఖను తమదిగా భావించాలని, విశాఖ వేల్లేందుకు అడుగులు పడాలని ఇటీవల తనను కలిసిన సినీ ప్రముఖులతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోరారని గుర్తుచేసారు. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి మహానగరాలతో పోటీపడగల సత్తా విశాఖకు మాత్రమే ఉందని అన్నారు. సినీ ప్రముఖులు ఆదిశగా అడుగులు వేస్తే ఇళ్లకు, స్టూడియోలకు స్థలాలిస్తామని ప్రకటించారని అన్నారు.

తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని స్టూడియోల ఏర్పాటుకు రాయితీలు, షోల సంఖ్య పెంపు, టిక్కెట్ ధర మెదలగు సమస్యలపై తనను కలిసిన సినీ ప్రముఖులు బృందానికి హామీ ఇచ్చారని అన్నారు. చిత్రపరిశ్రమకు చెందిన సమస్యలపై సిఎం జగన్ సానుకూలంగా స్పందించినట్లు హీరో చిరంజీవి సమావేశం అనంరతం మీడియాకు వివరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసారు.

పోలీసులపైనా, ఓ మహిళా అధికారిపైనా నోరు పారేసుకున్న అయ్యన్నా మీరు తలకిందులుగా తపస్సు చేసినా, అక్రమ సంపాదన అంతా వెదజల్లినా మళ్ళీ గెలవడం కల్ల అని, ఎవరు బట్టలు చింపుకుని వీధుల వెంట తిరుగుతారో ఓపిక పడితే తెలుస్తుందని అన్నారు.

# రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ



గొలుగొండ (విజయభాను న్యూస్) : మండలంలో రావణాపల్లి గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లు సత్తిబాబు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. గత మూడు రోజులుగా వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శుక్రవారం ఉదయం లక్ష్మణ సమేత సీతారాములు విఘ్నేశ్వరుడు సరస్వతి దేవి విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం సీతారాముల కల్యాణాన్ని వేదపండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులందరికీ భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతకాయల రాజేష్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, స్థానిక సర్పంచ్ కొల్లు లక్ష్మి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు భీమిరెడ్డి సత్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు గోవిందు, పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీఎం మాట నిలబెట్టుకోవాలి

మాకవరపాలెం (విజయభాను న్యూస్) :- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ రెవెన్యూ సహాయకులు(విఆర్ఎ)లు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శుక్రవారం మూడో రోజుకు చేరుకున్నాయి. కనీస వేతనం రూ.21వేలు పెంచాలని, అర్హులైన వారికి వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాకవరపాలెం మండలం విఆర్ఎ సంఘం అధ్యక్షులు నాగమయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విఆర్ఎల కనీసం వేతనం రూ.21వేలకు పెంచుతామని ఎన్నికల ముందు, పాదయాత్ర సమయంలో నాటి ప్రతిపక్ష నేతగా ఉన్న వైయస్.జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని, ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 33 నెలలు దాటినా హామీని నిలబెట్టుకోలేదన్నారు.

# విఆర్ఎల నిరాహారదీక్షలకు వీఆర్వోలు మద్దతు

గొలుగొండ (విజయభాను న్యూస్) :- గొలుగొండ మండలం గ్రామ రెవెన్యూ సహాయకులు రిలే నిరహారా దీక్షలు శుక్రవారం మూడో రోజుకు చేరాయి. వీరికి మద్దతుగా మండల వీఆర్వోల అధ్యక్షులు సిహెచ్.రామకృష్ణ, కొత్త యల్లవరం అప్పారావు, ఇతర గ్రామ రెవెన్యూ అధికారు అందరూ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు పెంచాలని వారి డిమాండ్ల పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు పాల్గొన్నారు.

# ఏపీకి చరిత్రలో ఎవరు చేయని నష్టం జగన్ చేశారు

అమరావతి: ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ విభజన చట్టంలో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందన్నారు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి వల్ల రాష్ట్రానికి తీవ్రమైన నష్టం జరిగిందన్నారు. చరిత్రలో ఎవరూ చేయని నష్టం జగన్ చేశారన్నారు. ఒక్కసారి యువత ఆలోచన చేయాలన్నారు. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న దశలో ఆంధ్రప్రదేశ్ పతనావస్థలోకి వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం ప్రతిఒక్కరూ గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అన్నారు.

జగన్‌కు సొంత లాభం తప్ప.. ప్రజాక్షేమం పట్టదని చంద్రబాబు విమర్శించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జీవన ప్రమాణాలు దిగజారిపోయాయని తెలిపారు. రాజ్యాంగ వ్యవస్థలను విధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ సర్కార్‌ను ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు, వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. రాష్ట్ర ద్రోహుల ఆట కట్టించాలంటే.. ప్రజాచైతన్యం రావాలన్నారు. రాష్ట్రాన్ని జగన్ సర్కార్ అప్పుల ఊబిలోకి నెట్టేసిందని విమర్శించారు. రెండున్నరేళ్లలో జగన్‌రెడ్డి రూ.7లక్షల కోట్ల అప్పులు చేశారని తెలిపారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబంపై రూ.5 లక్షల అప్పు భారం మోపారన్నారు. జగన్ చేసే అప్పులు ఎవరూ కట్టరని.. రేపు ప్రజలే కట్టాలని చెప్పారు. ప్రభుత్వ ఆస్తులన్నీ తాకట్లు పెడుతున్నారని చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# రోడ్లను ఆక్రమించిన వినియోగము లేని పాత వాహనాలను తొలగించండి

## - జివిఎంసి కమిషనర్ డాక్టజి. లక్ష్మీశ





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జివిఎంసి పరిధిలో రోడ్లను ఆక్రమింఛి వినియోగంలో లేని పాత వాహనాలను తొలగించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా 3వ జోన్ 20వ వార్డు పరిధిలోని కాగితపు వీధి, గాంధీ సెంటర్, ఎంవిపి సెక్టార్-12 తదితర ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్ ఎన్. లక్ష్మితో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎంవిపి సెక్టార్- 12లో ఉన్న పార్కు వద్ద రోడ్లకు ఇరివైపులా వినియోగం లేని పాత వాహనాలను పలుమార్లు తొలగించమని సూచించినప్పటికీ, తొలగించని కారణంగా పట్టణ ప్రణాళిక అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇపిడిసిఎల్ భూగర్భ విద్యుత్ లైన్ల పనుల కొరకు తీసిన గోతులను, పని పూర్తి అయిన వెంటనే వాటిని పూడ్చివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీలో పాల్గొని, "ఆజాద్ కా అమృత్" మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, స్వచ్ఛ సర్వేక్షణ్-2022లో మొదటి ర్యాంకే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలుతో అధికారులు కలిసి పనిచేయాలని ఆదేశించారు. వార్డులో యూజర్ చార్జీలు వసూలు పై ఆరా తీసి, వసూళ్లను వేగవంతం చేయాలని వార్డు శానిటరి కార్యదర్శిలను ఆదేశించారు. కార్యదర్శులకు స్వచ్ఛ సర్వేక్షణ్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే స్వచ్ఛ సర్వేక్షణ్ పై ప్రజలకు వివరించగలమని తెలియజేశారు.

భూగర్భ డ్రైనేజి లైన్లు తరచుగా రిపేర్లు రాకుండా వాటని వెంటనే బాగుచేయాలని, పెదవాల్తేరు చేపల బజారులో లోనికి వెళ్లేందుకు ఒక మార్గమే ఉన్నందున రెండో మార్గం కూడా ఏర్పాటు చేయాలని, వార్డులో రోడ్లు, కాలువలు శిథిలావస్థలో ఉన్నాయని వాటిని నూతనంగా నిర్మించాలని స్థానిక కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ వార్డులో ఉన్న ప్రతి సమస్యను అంచెలంచెలుగా పూర్తి చేస్తామని ఆమెకు తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి.శాస్త్రి, ఎఎంఒహెచ్ డాక్టర్ లక్ష్మి తులసి, కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస రావు, పి.ఆర్.ఒ./సెక్రటరి ఎంవిడి ఫణిరాం, ఎపిడి పద్మావతి, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు, అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో వైద్య వృత్తి మహోన్నతమైనది



అచ్యుతాపురం ( విజయభాను న్యూస్ ) : సమాజంలో వైద్య వృత్తి మహోన్నతమైనదని , పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న అచ్యుతాపురంలో ఆధునిక వైద్య సదుపాయాలతో శ్రీ విష్ణ హాస్పిటల్ ప్రారంభించడం చాలా అభినందనీయమని ఎంపీపీ కోనా సంధ్య బుజ్జి , జడ్పిటిసి లాలం రాంబాబు (రాము) అన్నారు . శుక్రవారం అచ్యుతాపురం- గాజువాక రోడ్ లో గల శ్రీ విష్ణ హాస్పిటల్ వద్ద ఉచిత వైద్య శిభిరంతో పాటు, రక్తదాన శిబిరంలో వారు పాల్గొన్నారు . శ్రీవిష్ణ హాస్పిటల్ వైద్యాధికారి సుధీర్ ఈ శిభిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. అలాగే రక్తదాన శిబిరంలో కూడా 30 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ జడ్పిటిసి నర్మాల కుమార్, ఎంపిటిసిలు ద్వారపురెడ్డి వెంకటలక్ష్మి , లాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో వైద్య వృత్తి మహోన్నతమైనది

అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : సమాజంలో వైద్య వృత్తి మహోన్నతమైనదని , పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న అచ్యుతాపురంలో ఆధునిక వైద్య సదుపాయాలతో శ్రీ విష్ణ హాస్పిటల్ ప్రారంభించడం చాలా అభినందనీయమని ఎంపీపీ కోనా సంధ్య బుజ్జి , జడ్పిటిసి లాలం రాంబాబు (రాము) అన్నారు . శుక్రవారం అచ్యుతాపురం- గాజువాక రోడ్ లో గల శ్రీ విష్ణ హాస్పిటల్ వద్ద ఉచిత వైద్య శిభిరంతో పాటు, రక్తదాన శిబిరంలో వారు పాల్గొన్నారు . శ్రీవిష్ణ హాస్పిటల్ వైద్యాధికారి సుధీర్ ఈ శిభిరంలో ఉచితంగా వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. అలాగే రక్తదాన శిబిరంలో కూడా 30 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ జడ్పిటిసి నర్మాల కుమార్, ఎంపిటిసిలు ద్వారపురెడ్డి వెంకటలక్ష్మి బాబ్జి , లాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హిజాబ్ మా హక్కు

**- హిజాబ్ ను నిషేధిస్తూ జారీ చేసిన ఆర్డినెన్సును తక్షణమే వెనక్కి తీసుకోవాలి**

**- విశాఖ ముస్లిం మహిళలు ఆందోళన**




విశాఖపట్నం (విజయభాను న్యూస్): కర్ణాటక హిజాబ్ సంఘటనను నిరసిస్తూ విశాఖలో ముస్లిం మహిళలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. అంబు సరంగ్ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో కోటవీధి లోని మసీదు నుండి విక్టోరియా మహారాణి విగ్రహం వరకు ముస్లిం మహిళలు ప్రదర్శన నిర్వహించారు .హిజాబ్ అనుకూలంగా ఉన్న ప్లకార్డులు చేతబట్టిన ముస్లిం మహిళలు కర్ణాటక ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. హిజాబ్ ను నిషేధిస్తూ జారీ చేసిన ఆర్డినెన్సును తక్షణమే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధ మత స్వేచ్ఛను, మైనారిటీ మత సంస్థల సాంస్కృతిక హక్కులను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలని పెద్దపెట్టున నినదించారు . ఈ సందర్భంగా పలువురు ముస్లిం మహిళలు మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం ఉడిపిలోని ఓ పి యు సి కాలేజీలో ముస్లిం విద్యార్థులను హిజాబ్ ధరించి కాలేజీకి రావద్దని యాజమాన్యం చెప్పడంతో విద్యార్థినులు హైకోర్టులో పిటిషన్ వేశారనీ, కోర్టు రాజ్యాంగబద్ధమైన తీర్పును ఇస్తామని ప్రకటించడం సంతోషదాయక మన్నారు. కానీ అప్పటి వరకు ముస్లిం విద్యార్థినులు హిజాబ్ ధరించి వద్దని చెప్పడం రాజ్యాంగం ముస్లిం మహిళలకు కల్పించిన హక్కును కాలరాయడమే నని విమర్శించారు. అయితే తీర్పు వెలువడే లోపలే వివిధ సంఘాల వాళ్ళు అనేక ప్రాంతాల్లో విద్యా సంస్థలకు కాషాయ కండువాలు ధరించి వచ్చి అల్లర్లు సృష్టించడం బాధాకరమన్నారు. ముస్లిం మహిళలు విద్యార్థులు స్వేచ్ఛగా తమ మతపరమైన సాంప్రదాయాలను పాటించే విధంగా ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు .త్వరలో జరగనున్న ఎన్నికల్లో లబ్ధి పొందడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం మత పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు

# ఘంటసాలకు భారత రత్న ప్రధానం చేయాలి

**- ఘంటసాల వర్థంతి సభలో వక్తల డిమాండ్**



విశాఖ సిటీ ( విజయభాను న్యూస్) : పండిత పామర జన రంజకమైన గానామృతం పంచిన గాన గంధర్వుడు ఘంటసాలకు కేంద్రం భారత రత్న ప్రకటించాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. అమర గాయకుడు ఘంటసాల 48వ వర్ధంతిని శుక్రవారం ఉదయం ఆర్కే బీచ్ రోడ్డులో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘంటసాల వర్ధంతి సభ జరిగింది. సభలో పాల్గొన్న ఏపీ టెక్నాలజీస్ మాజీ చైర్మన్ కొయ్య ప్రసాద రెడ్డి మాట్లాడుతూ గాయకుడిగా, సంగీత దర్శకుడిగా, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 18 నెలలు జైలు జీవితం గడిపిన ఘంటసాలకు భారత రత్న ప్రకటించాలని కోరారు. వైకాపా నాయకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్ మాట్లాడుతూ సినిమా పాటలతో పాటు భగద్గీతను అత్యద్భుతంగా గానం చేసి ప్రజా రంజకంగా స్వర రచన చేసి సామాన్యులలో ప్రాచుర్యం కల్పించారన్నారు. ప్రముఖ రచయిత డా. నండూరి రామకృష్ణ మాట్లాడుతూ సంగీత విద్వాంసుడు భూపెన్ హజారికా కు మరణించిన తర్వాత 2019 లో ప్రభుత్వం ఇచ్చిందని పేర్కొన్నారు. ఘంటసాల విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బొమ్మిడి సత్యనారాయణ, చింతా ప్రభాకర్, పి.ఎన్. తిలక్, సీర నాగేశ్వరరావు, మస్తాన్ రెడ్డి, కె ఎస్. ప్రకాష్, పల్లా వెంకటేష్ మాస్టర్, మహ్మద్ షకీల్, శివ జ్యోతి, రవి తేజ, వంశీ హెల్పింగ్ హ్యాండ్స్ భార్గవ్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశి పురస్కరించుకుని అప్పన్న అనుబంధ దేవాలయాల్లో కళ్యాణోత్సవములు



సింహాచలం (విజయభాను న్యూస్) భీష్మ ఏకాదశి పురస్కరించుకుని నేడు శ్రీ స్వామి వారి అనుబంధ దేవాలయాలు సింహాచలం కొండ పైన త్రిపురాంతక స్వామివారి దేవాలయము నందు రాత్రి 9 :30 నిమిషాలకు గ్రామ తిరువీధి తదనంతరము గౌరీ కళ్యాణం ప్రారంభమగును. కొండ దిగువన శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయము నందు సాయంకాలం నాలుగు గంటల నుండి గ్రామ తిరువీధి రాత్రి 7 గంటలకు కళ్యాణ మహోత్సవములు ప్రారంభం మాధవ స్వామి వారి దేవాలయం మాధవధార నందు సాయంకాలం ఆరు గంటలకు మాధవ స్వామి వారి కల్యాణం ప్రారంభమగును రాత్రి 8 : 30 నిమిషాలకు తిరువీధి కార్యక్రమం జరుగును మరియు శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవాలయం మాధవధార రాత్రి 7:30 నిమిషాలకు కళ్యాణమహోత్సవం తదుపరి 9:00 నుండి తిరువీధి జరుగును. భీష్మ ఏకాదశి రోజున ఈ ఉపాలయాలు నందు జరుగు కళ్యాణ మహోత్సవాలను తిరువీధి ఉత్సవాలలో భక్తులందరూ తిలకించి వలసినదిగా ఆలయ కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

## ఉత్తమ పరిశోధనలకు గీతం పిహెచ్డి అవార్డు

సాగర్‌నగర్: (విజయభాను న్యూస్): సామాజికంగా ప్రయోజనం కలిగించే పలు పరిశోధనలను చేపట్టి పిహెచ్‌డి పూర్తి చేసిన పలువురు పరిశోధకులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పిహెచ్‌డి డాక్టరేట్‌లను ప్రకటించింది. ఈ మేరకు గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ పరిశోధకుల వివరాలను శుక్రవారం తెలిపారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) పరిజ్ఞానాన్ని ఉపయోగించి టెలీమెడిసిన్ సేవలను ఏ విధంగా మారుమూల గ్రామాలను సమర్ధంగా అందించవచ్చో గుర్తించిన గీతం భౌతిక శాస్త్ర విభాగం పరిశోధకుడు డాక్టర్ రాజా కుళ్ళియప్పకు పిహెచ్‌డి అవార్డును ప్రకటించారు. పట్టణాలలో ఉండే వైద్య నిపుణులు గ్రామీణ ప్రాంతాలలోని రోగులతో వీడియో కాన్ఫరెన్సింగ్ విధానంలో ఎలాంటి ఆటంకం లేకుడా మాట్లాడేలా నమూనా పరికరాన్ని తయారు చేసినట్లు డాక్టర్ రాజా కుళ్ళియప్ప తెలిపారు. గీతం భౌతిక శాస్త్ర విభాగం సహాయ ప్రొఫెసర్ డాక్టర్ సి.మణికుమార్ మార్గదర్శకంలో తన పరిశోధన జరిపానని వెల్లడించారు. భారతీయ వాతావరణ మార్పులను అంచనా వేయడంలో ఉపగ్రహ సమాచారానికి ట్రోపోస్ఫియర్‌లో ఎదురవుతున్న ఇబ్బందులను ఏ విధంగా అధిగమించివచ్చో తన పరిశోధనల ద్వారా నిరూపించనందుకు గాను గీతం ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధకుడు డాక్టర్ ఆర్. ప్రభాకర్‌కు గీతం పిహెచ్‌డి అవార్డును ప్రకటించింది. విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.వెంకటరమణ పర్యవేక్షణలో తన పరిశోధనలు జరిపినట్లు డాక్టర్ ప్రభాకర్ వెల్లడించారు.

# జయప్రదంగా సంవత్సరకాలం సాగిన విశాఖ స్టీల్ పోరాటం




విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కేంద్ర బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నూరు శాతం అమ్మాలని 27.1.2021న కేబినెట్ సబ్ కమిటి నిర్ణయించింది. దీనికి వ్యతిరేకంగా 12.2.2021 కూర్మన్నపాలెం హైవే ఎదురుగా ప్రారంభమైన రిలే నిరాహార దీక్షా శిబిరం ప్రారంభమైంది. కరోనా కాలంతో సహా వివిధ రూపాల్లో సాగుతున్న ఈ పోరాటానికి కొన్ని ముఖ్య కారణాలు విశాల ఐక్య మద్దతును దేశవ్యాప్తంగా సాధించడం ప్రధమ కారణం. వారి మధ్య ఎన్ని విభేదాలున్నా విశాఖ స్టీల్ పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు 18.2.2021న జరిగిన భారీ బహిరంగ సభలో మద్దతు ప్రకటించాయి. ఆగస్టు 2, 3 తేదీలలో ఢిల్లీ జంతర్‌మంతర్ సభకు 30 మంది ఎం.పి.లు జాతీయ పార్టీల నాయకులు ప్రత్యక్షంగా వచ్చి మద్దతు ప్రకటించారు. ఆగస్టు 4, 5 తేదీలలో మిగిలిన రాజకీయ పార్టీల ప్రముఖ నాయకులు శరద్ పవార్, మల్లిఖార్జున ఖర్గేతో సహా ప్రతిపక్ష రాజకీయ పార్టీలు సంఘీభావం తెలిపారు. అఖిల భారత ట్రేడ్ యూనియన్ నాయకులు, సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు రాకేష్ తికాయత్‌తో సహా స్వయంగా విశాఖ స్టీల్ ప్లాంట్ వచ్చి పోరాటాన్ని బలపర్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లోని పర్మినెంట్ కార్మికులు, ఆఫీసర్లు, కాంట్రాక్టు కార్మికుల సంఘాలు అన్నీ ఒక తాటిపైకి వచ్చి "విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటి"గా ఏర్పడింది. సంవత్సరమంతా ఏకగ్రీవ నిర్ణయాలు చేసి అమలుచేసింది. విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు" అనే ఒకే జెండా, "విశాఖ స్టీల్‌ను అమ్మనివ్వం" అనే ఒకే ఎజెండాతో ఉద్యమం కొనసాగుతుంది. ప్రతి ఉద్యమంలోనూ వేలాదిగా కార్మికులు, ప్రజలు పాల్గోవడం వల్ల జీవనదిగా పోరాటం కొనసాగుతున్నది. రాష్ట్ర వ్యాపిత ఉద్యమంగా నిరంతరంగా ఈ ఉద్యమం సాగుతున్నది. ప్రతి జిల్లాలో అన్ని పార్టీలు, ప్రజాసంఘాల ఐక్య వేదికలు ఏర్పడి జిల్లా కార్యక్రమాలు సాగుతున్నాయి. జిల్లాల్లో బంద్‌లు, రాస్తారోకోలు, కోటి సంతకాల ఉద్యమాలు సాగుతున్నాయి. విజయవాడ కేంద్రంగా విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యాపిత కార్యక్రమాలు జయప్రదంగా జరుపుతున్నది. గ్రేటర్ విశాఖ కార్పొరేషన్, విశాఖ, విజయ నగరం జిల్లా పరిషత్ సహా ప్రజాప్రతినిధుల సభలు ఈ ఉద్యమంతో మారుమ్రోగుతున్నాయి.

బిజెపి ఆంధ్రప్రదేశ్ ప్రజలపై ఆడిన మైండ్‌గేమ్‌ను ప్రజలు తిరస్కరించారు. ప్రతి పార్లమెంట్ సమావేశాల్లోను మంత్రులు విశాఖ స్టీల్‌ను అమ్మి తీరుతామనే ప్రకటనలు అవసరం లేకున్నా చేశారు. జి.వి.ఎల్.తో సహా బిజెపి జాతీయ నాయకులు ప్రతి నెలా విశాఖ వచ్చి విలేఖర్ల ప్రెస్‌మీట్‌లు పెట్టి అసత్యాలు ప్రచారం చేశారు. విశాఖ స్టీల్‌కు స్వంత గనులు కేటాయించకుండా బిజెపి ద్రోహం చేస్తున్నది. అయినా ఈ సంవత్సరం 9 మాసాల్లో రు.700 కోట్లు నికర లాభాలు ఆర్జించాం. నిర్వాసిత నాయకులను తమ పార్టీ ఖర్చులతో ఢిల్లీకి పిలిచి ప్రైవేట్ అయినా నిర్వాసితులకు మేలు జరుగుతుందని ప్రకటనలు చేశారు. ప్రజల్లో చీలికలు తేవాలని ప్రయత్నించారు.

ఈ ప్రయత్నాలన్నీ బెడిసికొట్టాయి. బిజెపి ఎన్ని ప్రకటనలు చేస్తే అంత ఎక్కువగా నిరసనలొచ్చాయి. విశాఖ స్టీల్‌ను ప్రైవేట్ చేయాలని నిర్ణయించిన బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒకే లక్ష్యంతో ఉద్యమం ముందుకెళ్తున్నది.

విశాఖ స్టీల్ ఉద్యమం మీడియా సంపూర్ణ మద్దతిచ్చింది. విశాఖ స్టీల్ ఉద్యమం ప్రతి పిలుపుకు మీడియా వెన్నుదన్నుగా నిలిచింది. మీడియా విశాఖ స్టీల్ ఉద్యమానికి ఇచ్చిన అపూర్వ మద్దతుకు యావత్తు మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు.

విశాఖ స్టీల్ ఉద్యమం సంవత్సరకాలం నిరంతరాయంగా, సమరశీలంగా సాగడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు. భారతదేశంలోనే ప్రైవేట్‌కు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటాల్లో ఒక ఆదర్శవంతమైన పోరాటం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మం అని ప్రకటించడం, స్వంత గనులు కేటాయించేవరకూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మా పోరాటం కొనసాగుతుందని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

## కొనసాగుతున్న వీఆర్ఏల దీక్ష



అరకులోయ (విజయభాను న్యూస్) : మండల డలకేంద్రం లో వీ.ఆర్.ఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా వి.ఆర్.ఎలు రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ఉదయం నుంచి చేపట్టారు,ఈ సందర్భంగా సి.ఐ.టి.యు నాయకులు మాట్లాడుతూ.... వీ.ఆర్.ఏలకు 21వేల వేతనం చెల్లించి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలన్నారు, ఇచ్చిన డి.ఏ ల ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని డీఏ తో కూడిన వేతనం చెల్లించాలని నామినీలు గా పనిచేస్తున్న వారందరికీ వీ.ఆర్.ఏలుగా నియమించి ఆ కుటుంబాలకు ఆదుకోనీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు,ప్రతి ఒక్క వీ.ఆర్.ఎల కు వాచ్మెన్,వీఆర్వో , పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు, ప్రతి ఒక నామిని వి.ఆర్.ఏ లకు వీఆర్ఏలు గా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు నరాజీ అప్పారావు. బి కొండు. మొత్తి. వెంకటరావు. గోపన్న. బుజ్జయ్య. పైడితల్లి. రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

**నేడు అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో**

## విగ్రహం పున: ప్రతిష్ట

భీమునిపట్నం, (విజయభాను న్యూస్) : : స్థానిక చిన్న బజార్ స్మిత్ వీధిలో అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో శనివారం అనగా ఈ రోజు శాస్త్రోక్తంగా అభయాంజనేయ స్వామి వారి విగ్రహం పున: ప్రతిష్ట చేయడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త లచ్చు బుగత రామ కృష్ణ తెలిపారు.

# విజయభాను సంపాదకీయం

## భాషా నైపుణ్యాలపైనే దృష్టి

ఈ మధ్య ఒక వీడియో వైరలయింది. అందులో ఆరేండ్ల వయస్సు పాప తన వయస్సు వారికి, ఇతర పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు ఒకటి తరువాత ఒకటి సబ్జెక్టులు గుప్పిస్తుంటే ఎంత కష్టంగా ఉందో ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి చక్కగా వివరించింది. నిజానికి ఆమె ముద్దు మాటల్లో మన విద్యావ్యవస్థలో ఉన్న లోపాలు, చేయవలసిన మార్పులు తెలుస్తున్నాయి.

భాష నేర్చుకోవటం, సాంకేతిక అంశాలు నేర్చుకోవటం కంటే భిన్నంగా ఉంటుంది. దానికి హృదయ స్పందన అవసరమవుతుంది. ఇది పాఠశాల స్థాయిలోనే ఎదుగుతున్న వయస్సు వారికి అబ్బుతుంది. 14 సంవత్సరాల తర్వాత భాషలు నేర్చుకోవటం కష్టమవుతుందని పరిశోధనలు నిరూపించాయి.

మన దేశం ఒకే భాషా సంస్కృతుల వ్యవస్థ కాదు. శతాబ్దాల తరబడి వివిధ రాజ్యాలుగా ఉండి, వివిధ భాషలు, సంస్కృతులు, విదేశీ దండయాత్రల ఫలితంగా వివిధ మతాలు ఏర్పడిన వైవిధ్యభరిత ఉపఖండం. ఇంగ్లీషు ద్వారా బోధన మొదలైన తరువాత 1947 దాకా రాజకీయ కారణాలతో ప్రాంతీయ భాషలను కొంతవరకు నిర్లక్ష్యం చేయటం జరిగింది. అయితే విద్య అందరికీ అందించటంలో విఫలమైన (స్వాతంత్ర్యానంతరం కూడా) ప్రభుత్వాల వల్ల ఈ భాషలకు మేలు జరిగి, ఇంకా వాడుక భాషలుగానే ఉన్నాయి. కానీ ఈ వైవిధ్యాన్ని అర్థం చేసుకోని విద్యావేత్తల వల్ల సమాజంలో చాలా ప్రతికూలతలు, వైరుధ్యాలు పెరిగాయి. భాషల ఔన్నత్యంపై అవగాహన ఉన్న విద్యావేత్తలు ఈ డబ్బు ఏండ్లుగా మొత్తుకుంటున్నా భాషా బోధన మెరుగుపడలేదు, భాషా విధానాన్ని సరిగా రూపొందించలేదు. ఈ వైఫల్యం వ్యాసం మొదట్లో చెప్పిన పాప వీడియోలో తేటతెల్లమైంది. నిజానికి కొవిడ్ మహమ్మారి చాలా విషయాల్లో మన కళ్ళు తెరిపించింది. ఈ ఏడాది కాలం ఆన్‌లైన్ టీచింగ్‌తో మనం పాఠశాల విద్యార్థులను ఎలా తీర్చిదిద్దగలిగి ఉండవచ్చో విశ్లేషిద్దాం!

మన దేశంలో ప్రతి విద్యార్థి ఎదుర్కొనే సమస్య భాషా నైపుణ్యాలు. ప్రపంచ భాష అయిన ఇంగ్లీషు తప్పనిసరిగా నేర్చుకోవలసినదే. దానికి తోడు దేశ భాష నేర్చుకోవాలి. అయితే దేశంలో చాలామందికి ఎందుకూ పనికిరాని హిందీని రాష్ట్ర భాషగా నిర్ణయించటం వల్ల విద్యావ్యవస్థ మీదే కాక చిన్నపిల్లల వ్యక్తిత్వ వికాసం మీద కూడా దెబ్బ పడింది. దాని బదులు సంస్కృతం, ఉర్దూ భాషలను రాష్ట్ర భాషలుగా గుర్తించి వాటిలో ఒకటి, ఇంగ్లీషు, మాతృభాషలను త్రిభాషా సూత్రంలో చేర్చి ఉంటే ఇంత గందరగోళ పరిస్థితి ఉండేది కాదు. ఎందుకంటే ఉర్దూ మాతృభాష అయినవారు మూడో భాషను ఎన్నుకోవచ్చు. అది పర్షియన్ గానీ, అరెబిక్ గానీ అవ్వచ్చు. ఇతర భారతీయ భాషలన్నీ సంస్కృతం నుంచి పుట్టినవే గనుక వారికీ సులభమయ్యేది. పైగా పాఠశాల స్థాయిలో సంస్కృతం నేర్చుకోవడం వల్ల ముఖ్యమైన లాభాలు రెండున్నాయి. ఒకటి సంస్కృత భాష నేర్పినప్పుడు కూడా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అంశాలే ఉంటాయి.

ఉదాహరణకు పంచతంత్ర కథలలో నీతి, నిజాయితీ, త్యాగం, మంచితనం, ధైర్యం, సమాజ స్పృహ ఉంటాయి. మోసం, అసత్య ప్రవర్తన, చెడు మొదలైన వాటిని ఎట్లా రూపుమాపాలి వంటి అంశాలు ఉంటాయి. వీటిని చదువడం వల్ల పిల్లల వ్యక్తిత్వం అలవోకగా ఎదుగుతుంది. మంచీ-చెడూ, ధర్మం-అధర్మం, నీతి-అవినీతి మధ్యనున్న వ్యత్యాసం అర్థం చేసుకోవటమే కాక మంచి వ్యక్తులుగా వారిని రూపుదిద్దుకునేట్టు చేస్తాయి ఈ కథలు. ఇంకా సుభాషితాలు ఒక్కో పద్యం ఒక్కో రత్నం. అయితే వీటిని పాఠశాల స్థాయిలో చెప్పాలంటే భాషా నైపుణ్యాల బోధన మీద కూడా దృష్టి ఉండాలి. ఇది జరిగితే పిల్లలు తమ సంస్కృతిని అవగాహన చేసుకుంటారు. ఇంగ్లీష్ మీడియంలోనే చదువుకున్న తమిళ, మలయాళ విద్యార్థులకు, తెలుగు విద్యార్థులకు ఉండే వ్యత్యాసం చూస్తే ఈ విష యం అర్థమవుతుంది.



శ్రీకాకుళం జిల్లా పోలాకి మండలం తలసముద్రం లో దుప్పట్ల రమేష్ పెళ్లికి హాజరైన యువ నాయకులు పోలాకి జడ్పీటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య మరియు నరసన్న పేట ఎంపీపీ ఆరంగి మురళీధర్, పొందర మరియు కురాకుల ఛైర్మెన్ ప్రతినిధి అప్పన్న తదితరులు.

## సౌండ్ పెడితే రౌండే..
# రామచంద్రమ్మ పండగకు ఆంక్షలు

### విజయభాను ప్రతినిధితో సిఐ పెదిరెడ్ల



పరవాడ (విజయభాను న్యూస్) : పండగలకు, తీర్థాలుకు సౌండ్ సెట్టింగులుతో స్టేజిలువేసినా, కోడిపందాలు నిర్వహించినా రౌండ్ తప్పదనీ పరవాడ సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు హెచ్చరించారు. ఈమేరకు శుక్రవారం అయన విజయభాను ప్రతినిధితో మాట్లడుతూ పరవాడ మండలం వాడచీపురుపల్లి ప్రాంత పరిధిలో ఈ నెల 15 నుంచి 17 వ తేదీ వరకు జరుగునున్న శ్రీ రామచంద్రమ్మ పండగ మహోత్సవం సందర్భంగా పోలీసువారు పలు ఆంక్షలు విధిస్తున్నట్లు పరవాడ సిఐ పెదిరెడ్ల ఈశ్వర్రావు తెలిపారు.కరోనా మూడవదశలో భాగంగా కోవిడ్ నిభంధనలు అమలులో ఉన్నందున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు ఎటువంటి స్టేజ్ సెట్టింగులు మరియు మైక్ లకు అనుమతులు లేవని అదేవిదంగా బల్ల ఆటలు,రికార్డింగ్ డాన్సులు వంటి చట్ట వ్యతిరేఖమైన కార్యక్రమాలు నిర్వహించినా వారికి సహకరించిన అటువంటి వారిపైన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా సిఐ పెదిరెడ్ల ఈశ్వరావు వెల్లడించారు. హద్దులు మీరి సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేదిలేదు అని ఈసందర్భంగా అయన హెచ్చరించారు.

## వేచలంలో ఘనంగా సీతారాముల ఆలయ నిర్మాణ మహోత్సవం



దేవరాపల్లి (విజయభాను న్యూస్) : మండలంలోని వేచలం గ్రామంలో సీతా రాముల ఆలయ పునఃర్నిర్మాణ వేడుకలు శుక్రవారం అర్చకులు పాకల కామేశ్వరరావు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఆలయ పునః ప్రతిష్ట వేడుకలకు మాజీ మండల పరిషత్ అధ్యక్షులు కిలపర్తి భాస్కర రావు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆలయ నిర్మాణం భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని శ్రీ రామ నామం జపించారు. పంచాయతీ సర్పంచ్ నాగిరెడ్డి శరారినాయుడు(నాయుడు తాత)దంపతులు, జడ్పీటిసి కర్రీ సత్యం, ఎంపీటీసీ రెడ్డి లక్ష్మి, రెడ్డి బలరాం దంపతులు, రెడ్డి వెంకట కృష్ణంనాయుడు(ఆర్ వి కె)దంపతులు, బోయిల కింతాడ సర్పంచ్ మండల పార్టీ అధ్యక్షులు బూరే బాబురావు, ఈ సీతారాముల ఆలయం పునః ప్రతిష్ట వేడుకల్లో పాల్గొని భూమి పూజ చేసి సీతా రాముల నామం స్మరించారు. ఈ వేడుకతో ఆ గ్రామ మంతా శ్రీ రామనామ జపంతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.

# వాలంటర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

### - ఎంపీడీవో సిహెచ్ సుబ్బలక్ష్మి

దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండలంలోని 9 సచివాలయాల పరిధిలో వాలంటరీ పోస్టులకు ఇంటర్వ్యూలకు దరఖాస్తు చేసుకోమనగా కేవలం ఏడు దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి అన్నారు. గరిశింగి సచివాలయం పరిధిలో నుంచి ఒక దరఖాస్తు, వెంకట రాజపురం సచివాలయం పరిధి నుంచి రెండు దరఖాస్తులు, కొత్తపెంట నుంచి ఒక దరఖాస్తు,కాశీపురం నుంచి రెండు దరఖాస్తులు, దేవరాపల్లి-2 సచివాలయం పరిధినుంచి నుంచి ఒక దరఖాస్తు, ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించామన్నారు. అలాగే రైవాడ, దేవరాపల్లి-1, మామిడిపల్లి, చింతలపూడి, సచివాలయాల పరిధి నుంచి ఒక్క దరఖాస్తు కూడా రాలేదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం పరిపాలనాధికారి జి.వి. రమణ, కొత్తపేట పంచాయతీ కార్యదర్శి ఎస్. అనురాధ ఉన్నారు.



## సమయం

# అనర్హులకు అందలమివ్వరాదు

ఒక పని చెయ్యాలంటే ఆ పని చేసేవారికి దానిని పూర్తి చేసే శక్తిసామర్థ్యాలు వుండాలి. అంటే వారు ఆ పని చెయ్యడానికి అర్హులైయుండాలి. ప్రతి ఉద్యోగానికీ ఒక అర్హతను నిర్ణయిస్తారు. కాబట్టి వారు ఆ ఉద్యోగానికి సరిపోతారో లేదో, పని సరిగ్గా చెయ్యగలరా అనేవి పరీక్షించి వారికి ఆ ఉద్యోగం కేటాయిస్తారు. కానీ ఏం చేస్తాడో తెలియకుండా పొందే ఉద్యోగమే రాజకీయ పదవులు, ఒక ప్రజా ప్రతినిధిని మనం ఎన్నుకుంటే అతను ఏం చేస్తాడో తెలియదు. కాబట్టి మనం రాజకీయ నాయకులను ఎన్నుకునేటప్పుడు వారి అర్హతలను గుణగణాలను పరిశీలించి ఎన్నుకోవాలి. కానీ నేడు అధికారంలో, చట్టసభలలో ఉన్న వారిలో సగానికి సగం మంది నేరచరిత్ర కలిగిన వారే. వారు చట్టసభలో కూర్చున్నా తమ సహజ గుణాన్ని వీడకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అటువంటి అనర్హులను అందలమెక్కిస్తే మన దేశప్రగతి ప్రశ్నార్థకంగా మారుతుంది. వారు పంచే డబ్బుకీ, పోసే మద్యానికి తలొగ్గి ఓటు వేస్తే అయిదు సంవత్సరాల పాటు వారు మనతో చెలగాటమాడతారు. కాబట్టి మంచివారిని రాజకీయాలలో ప్రోత్సహించాలి. అనర్హులకు అందలమివ్వరాదని ఓ శతకకవి ఇలా వ్రాశాడు.

'కనకపు సింహాసనమున
శునకము గూర్చుండబెట్టి శుభలగ్నమునన్
వొనరగ చట్టము గట్టిన
వెనుకటి గుణమేల మాను వినరా సుమతీ'

కవితా రచన:
వడ్లమాని అన్నపూర్ణ

# పంచాంగం

మాసం : మాఘ; తిథి : ఏకాదశి సా.4.04; మృగశిర ఉ.6.43; సా.వ.4.00ల 5.46. | శనివారం 12-02-2022

a **మేషం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. b **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. c **మిథునం** : ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెం టేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యో గస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్ర బృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరి ష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతరతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. i **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు


# "మాధవ స్వామి కళ్యాణం - కడు రమణీయం"



మాధవదార గ్రామంలో ఉన్న మాధవ స్వామి దివ్యక్షేత్రం లో కొలువైఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లీలా మాధవ స్వామి వారి కళ్యాణం నేడు భీష్మ ఏకాదశి పర్వదినాన అత్యంత వైభవంగా కడు రమణీయంగా జరుగుతుంది.



మాధవదార కళింగ సామాజిక వర్గానికి చెందిన స్థానికులు, అర్చక కుటుంబ సభ్యులు, మాధవ యువజన సమాజం వారి సౌజన్యంతో జరుగుతున్న స్వామి వారి కళ్యాణం, తిరువీధి ఉత్సవానికి ఎంతో ప్రాధాన్యత ఉంది, మాధవ దార గ్రామం లో పండుగ వాతావరణాన్ని తెచ్చింది, గ్రామ ప్రజలు అంతా ఏడాదికి ఒక్క సారి జరిగే ఈ వేడుక కోసం వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు, భారత దేశంలో ఎక్కడ లేని విధంగా గ్రామానికి చెందిన అర్చక కుటుంబ సభ్యులు నిత్య పూజ విధులు నిర్వర్తించే ఏకైక క్షేత్రం ఇది, ఇక్కడ మాధవ స్వామి వారు శ్రీదేవి భూదేవి సమేతంగా చిరు మందహాసం లో విగ్రహ రూప దర్శన భాగ్యం భక్తులకు కలుగుతుంది , నిత్యం ప్రవహించే జల దార, పకృతి రమణీయం ఆయన పచ్చని తోటలు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తాయి, మాధవ దార గ్రామస్థులు అధిక బాగం కళింగ సామాజిక వర్గానికి చెందినవారే, సంసృతి సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఎంతో ఉన్నతమైన భావాలు కలిగిన మాధవ దార గ్రామ ప్రజల ఆరాధ్య దైవం అయిన మాధవ స్వామి వారి కళ్యాణం , లోక కల్యాణం కోసం జరిగే ఒక గొప్ప వేడుక అని తెలియజేస్తూ



ఎండా మాధవస్వామి..
మాధవదార

# విజేతలకు బహుమతులు అందించిన శివప్రసాద్



కొయ్యూరు (విజయభాను న్యూస్) : కొయ్యూరు మండలం శరభన్నపాలెం గ్రామంలో మండల స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన నేనుసైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకలు శివప్రసాద్ విజేతకు నగదు బహుమతి అందజేసారు. ఏజెన్సీ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల్లో, చదువుల్లో రాణించి మన ప్రాంతానికి, రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని శివప్రసాద్ సూచించారు. కరోనా మహమ్మారి వేవ్ తగ్గిన వెంటనే నేను సైతం చారిటబుల్ పౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జిల్లాస్థాయి క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. నేను సైతం పౌండేషన్ నుండి త్వరలో ఏజెన్సీ ప్రాతంలో మరింత సేవ కార్యక్రమాలు విస్తఅత పరుస్తామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం పోటీలో పాల్గని మొదటి స్థానం కైవసం చేసుకున్న చందు టీమ్‌కి రూ.10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శరభన్నపాలెం ఎంపిటిసి లోకుల సోమ గాంధీ, స్వామి మాస్టర్, వెంకటేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ యంత్రాలను వినియోగించాలి



గొలుగొండ (విజయభాను న్యూస్) : వ్యవసాయ యంత్రాల ద్వారా పంటలు సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం గొలుగొండ మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద వ్యవసాయ యంత్రాలను రాయితీపై సరఫరా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల వ్యవసాయాధికారి మధుసూధనరావు పాల్గొన్నారు.

# లింగేటి సచివాలయం ఎక్కడ

**సచివాలయ ఉద్యోగుల జాడ తెలియని లింగేటి పంచాయితీ..**

**తక్షణమే అధికారులు స్పందించి సచివాలయ సిబ్బందితో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి.**

**ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ**



పాడేరు (విజయభాను న్యూస్) : విశాఖ ఆదివాసి ప్రాంతమైన పెదబయలు మండలం లింగేటి పంచాయితీ సచివాలయం ఉద్యోగుల జాడ లేదని స్థానిక ఆదివాసులు అనేకమార్లు మొరపెట్టుకున్న ఎవరు స్పందించడం లేదని తక్షణమే సచివాలయం తెరిపించి ఆ పంచాయతీ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సేవలందించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య విశాఖ జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ, విశాఖ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి అభివృద్ధి పాలన అంతా కూడా సచివా లయం పరిధిలోనే జరగాలని సూచించినప్పటికీ ఈ పంచాయతీలో మాత్రం దానికి భిన్నంగా సచివాలయ ఉద్యోగులు ఉన్నారని ఈ సచివాలయ ఉద్యోగులు ఏసచివాలయంలో విధులు నిర్వహిస్తున్నారు కూడా తెలియని పరిస్థితుల్లో ఉందని ఆ పంచాయితీ ప్రజలందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏం చేసుకోవాలి అన్న నేరుగా 30 కిలోమీటర్లు దూర ప్రయాణం చేసి మండల హెడ్ క్వార్టర్ కి వచ్చి పనులు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని గత ప్రభుత్వ పాలన కి ఈ ప్రభుత్వ పాలనకు ఇంకేం తేడా ఉందని పంచాయతీ పరిధిలో ఏ సమస్య చెప్పుకోవాలి అన్న సచివాలయం తెరుచుకోక పోవడంతో ఉద్యోగుల జాడ తెలియకపోవడంతో ఆ పంచాయతీ ఆదివాసుల నానా అవస్థలు పడుతున్నారని తక్షణమే లింగేటి సచివాలయం తెరిపించి సచివాలయ సిబ్బందితో విధులు నిర్వహించేలా చూడాలని అధికారులకు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆ పంచాయితీ ప్రజలతో పాడేరు ఐటీడీఏ లో ఆందోళన చేయవలసి ఉంటుందని వారు హెచ్చరించారు.

## కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో వృద్ధులకు బట్టలు పంపిణీ



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : కలిగొట్ల శ్రీదేవి జయంతి సందర్భముగా, కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి ఆధ్వ ర్యంలో శుక్రవారం విజయనగరం ప్రేమ సమాజంలో ఉన్నటు వంటి వృద్ధులకు ఆడవారికి చీరలు, తువ్వాళ్ళు, మగవారికి బని యన్లు, తువాళ్ళు, మరియు మధ్యాహ్నం సుమారు 50 మందికి ఆహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఛైర్మన్ కలిగొట్ల శ్రీరామ్, కలిగొట్ల వెంకట భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, కలిగొట్ల సూర్యనారాయణమూర్తి, కలిగొట్ల పద్మజ, బంగారుతల్లి, రమణ మరియు ఇతర ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.


## ఆదిమజాతి గిరిజనులకు పెద్దపీట వేస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి కి ధన్యవాదాలు

### ఎస్టీ కమిషన్ సభ్యురాలిగా అవకాశం కల్పించడం పై కృతజ్ఞతలు తెలియజేసిన కొర్రా రామలక్ష్మి



అనంతగిరి (విజయభాను న్యూస్) : గిరిజనులు అభ్యున్నతికి మునుపెన్నడూ లేని విధంగా రాజ్యాంగ పదవులను కట్టబెడుతున్న ఘనత ముఖ్య మంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డికే చెందుతుంది. నిన్న పివిటిజి మహిళ అరిబోరి సుభద్రకి జడ్పీ చైర్ పర్సన్ గా అవకాశం కల్పించారు. ఇప్పుడు కొర్రా రాము(రామలక్ష్మి) వైఫ్ ఆఫ్ రామచంద్ర రావు(న ర్సింగ్ అసిస్టెంట్, బొర్రా) పరంగి పోర్జ తెగ కు చెందిన నాకు రాష్ట్రంలో మొదటి సారిగా ఏర్పాటు చేసిన ఎస్టీ కమిషన్ లో సభ్యురాలిగా అవకాశం కల్పించారు. నాకు అత్యున్నత పదవిలో కూర్చోబెట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, నా పేరును రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వారి ద్వారా ప్రతిపాదించిన జీసీసీ ఛైర్‌పర్సన్ శోభ స్వాతి రాణి వారికి, ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ వారికి, మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి వారికి, మా, మన ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కుంభ రవిబాబు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్న. నాకు అప్పగించిన బాధ్యత ను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని తెలియజేశారు.

## సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ.1,01,116/- విరాళం



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాదు కు చెందిన కె.పండు బాబు శ్రీమతి వాణి దంపతులు రూ.1,01,116/- విరాళమును దేవస్థానం పిఆర్వో కొండలరావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో జూలై 29న తేదీన అన్నదానం జరిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా దాతలను పిర్వో కొండలరావు అభినందించారు.

# సెట్ కన్వీనర్ల నియామకం

**-ఐసెట్ కన్వీనర్‌గా ఆచార్య ఎన్.కిశోర్ బాబు**

**-ఏపి ఆర్‌సెట్ కన్వీనర్‌గా ఆచార్య డి.ఏ నాయుడు**

**-ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి**



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయభాను న్యూస్) : రాష్ట్ర స్థాయిలో ఎంబిఏ, ఎంసిఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపిఐసెట్ 2022 కన్వీనర్‌గా ఏయూ అడకమిక్ డీన్, కామర్స్‌మేనేజ్‌మెంట్ విభాగ ఆచార్యులు ఎన్.కిషోర్ బాబు నియమితులయ్యారు. రాష్ట్ర స్థాయిలో పీహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఏపీఆర్‌సెట్ 2022 కన్వీనర్‌గా ఇంజనీరింగ్ కళాశాల కెమికల్ ఇంజనీరింగ్ విభాగ ఆచార్యులు, ప్రవేశాల సంచాలకులు ఆచార్య డి.ఏ నాయుడు నియమితులయ్యారు. వీరికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో నియామక ఉత్తర్వులను అందజేసి అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అప్పగించిన బాధ్యతలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. పరీక్షల షెడ్యూల్ సిద్ధం చేసి, నియమిత కాలంలో నిర్వహించాలన్నారు. విశ్వవిద్యాలయం ప్రతిష్టను మరింత ఇనుమడింపచేసే విధంగా పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి బొత్స కుమారుని వివాహవేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి



పాడేరు (విజయభాను న్యూస్) : హైదరాబాద్ హైటెక్ ఎగ్జిబిషన్ సెంటర్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ కుమారుని వివాహ వేడుకల్లో పాడేరు శాసన సభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ,ఎ. పి. మెడికల్ కౌన్సిల్ సభ్యులు తమర్భ నర్సింగరావు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ముచ్చటించారు.

## పండిట్ దినదయల్ ఉపాధ్యాయ 54,వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పట్టనికి నివాళులు



పాడేరు (విజయభాను న్యూస్) : పాడేరు మండలం 182వ, వాత్ కొత్త పాడేరు గ్రామంలో శ్రీ గౌ " పండిట్ దినదయల్ ఉపాధ్యాయ 54,వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పట్టనికి నివాళులు అర్పించి బీజేపీ పార్టీకి సర్ప దివాన్ కార్యక్రమ పాడేరు మండల అధ్యక్షులు పాంగి రవి చంద్ర ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమ ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన యొక్క అత్యోదయా సిద్ధాంత, ఏకత్వా మనతవ సిద్ధాంత ఆధారణగా బీజేపీ పార్టీ స్థాపించిడ జరిగిందని అన్నడం జరిగింది. అందరూ పార్టీ ముందుకు తీసువేలి ఆయన ఆశయాలు నెరవేరచాలని కోరడం జరిగింది. ఈ రోజు మా ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆయన అత్యదయ్ సిద్ధాంత ఆధారంగానే అనేక ప్రజా సంక్షేమ పథకాలు చేపట్టడ జరిగింది.

ఈ కార్యక్రమంలో ముఖ్యాతిధిగా శ్రీ కురుసా ఉమామహేశ్వరరావు బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు, కురుసా రాజరావు రాష్ట్ర గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇంచార్జి,కాకిరి చిన్నయ్య రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు, నందోలి ఉమామహేష్ రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు, సల్ల రామకృష్ణ అరకు జిల్లా ప్రధాన కార్యదర్శి, పాంగి ఈశ్వరరావు 182,వ బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మీగణపతి ఆలయం ప్రారంభోత్సవం



భీమునిపట్నం (విజయభాను) : జీ వి ఎం సి భీమిలి జోన్ 3వ వార్డు ఎన్ టి ఆర్ కోలనీలో. ఆలయ కమిటీ అధ్యక్షుడు అల్లిపిల్లి వేణు, ఆలయ ధర్మకర్త పీత అప్పారావు ఆధ్వర్యంలో నిర్మించిన లక్ష్మీగణపతి ఆలయం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. గత మూడు రోజులనుండి అష్టాన పండితుల సమక్షంలో పూజలు నిర్వహించి లక్ష్మీగణపతి విగ్రహా దాతలు చౌదరి నూక వెంకటేష్, తులసి దంపతులచే ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో

భీమిలి నియోజకవర్గ టి డి పీ ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, డి ఎల్ డి ఏ చైర్మన్. భీమిలి జెడ్పీ టి సి గాడు వెంకటప్పడు, జీ వి ఎంసి 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి ఏడు కొండలు రెండవ వార్డ్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మీ, అప్పల నాయుడు, ఈ కార్యక్రమానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి మార్గమే శిరోధార్యమని, ప్రతీ ఒక్కరూ భక్తి మార్గంలో నడిచి ప్రశాంత జీవితానికి నాంది పలకాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జీ పోలి రాజు, దత్తత్రేయ, నూకాలమ్మ ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ కాసరపు నాగరాజు, అల్లిపిల్లి నర్సింగరావు, పెంటపల్లి

యోగే శ్వరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, అప్పికొండ అప్పలనాయుడు, వాసుపల్లి వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు

కాత్రేనికోన : కాత్రేనికోన మండలంలో ధాన్యం బకాయిలను వెంటనే చెల్లించాలని మండల వ్యాప్తంగా రైతులు డిమాండ్ చేస్తున్నారు. తొలకరి వరి పంట కోత కోసి ధాన్యం బస్తాలు వ్యాపారులకు తూసినప్పటికీ ఇప్పటివరకు నగదు రాలేదని మండలంలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుప్రస్తుతం ఇప్పుడు దాళ్వా పంట కొనసాగుతుందని పంటకు వరి నాట్లు వేసేందుకు అప్పులు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తాము తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .గతంలో తాము అమ్మిన వరి పంటకు రెండు మూడు రోజులు లేదా వారం రోజుల్లో నగదు తమకు అందేదని కానీ ఇప్పుడు మాత్రం రకరకాల కారణాలతో నగదు తమకు ఇవ్వకుండా వాయిదాలు వేస్తూ రోజులు గడుపుతున్నారని మేము పండించుకున్న పంటకు కూడా డబ్బులు రాకపోవడం దారుణమని ఏ వ్యాపార లావాదేవీలు అయినా సరే వెంటనే జరిగిపోతాయన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా మనస్సుకు ప్రశాంతత

## 18 అడుగుల సుబ్రమణ్య స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించిన 92వ వార్డు కార్పొరేటర్ బెహరా వెంకట స్వర్ణలత శివదేవి (స్వాతి) భాస్కరరావు





గోపాలపట్నం/ వెంకటాపురం(విజయభాను న్యూస్) : గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 92 వ వార్డు వెంకటాపురం మూడు గుళ్ళ జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీశ్రీశ్రీ సుబ్రహ్మణ్య స్వామివిగ్రహాన్ని 92 వ వార్డు కార్పొరేటర్ బెహరా వెంకట స్వర్ణలత శివ దేవి(స్వాతి) భాస్కర రావు , బెహరా విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ బెహరా విజయ చైతన్యలు ఆవిష్కరించారు.స్థానిక సాయి నగర్ కి చెందిన విగ్రహ దాత వరహ రమేష్ రెడ్డి, అరుణ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులుచే నిర్మించబడిన విగ్రహ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వచ్చారు. అనంతరం ముఖ్య అతిథి మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని అన్నారు. విశాఖ జిల్లాలో మొట్టమొదటి సారిగా 18 అడుగుల విగ్రహాన్ని నిర్మించి స్థానికంగా ప్రాముఖ్యతగల ప్రదేశంగా గుర్తింపు తెచ్చారన్నారు. అనంతరం వీరిచే విదికులు ప్రత్యేక పూజలను చేయించారు. వీరికి తీర్థ ప్రసాదములు ఆశీర్వచనం అందజేశారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపి మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి, వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, కంపర సత్తిబాబు, అభిరామ్, ధవళ మోహన్, గొంతెన నాగరాజు, రాము మాస్టర్, బండారు నాగేశ్వరరావు, ఎస్. శంకర్రావు బలిరెడ్డి నాగేశ్వరరావు, నానాజీ, లోకేష్ రెడ్డి, బాబురావు, గేదెల సూరిబాబు, వెంకట్రావు, జి. నూకరాజు, నీలాపు మహాలక్ష్మి రెడ్డి, బాలు, అప్పలరాజు, ఎన్ కనకరాజు, కంపర రాజ్యలక్ష్మి, బండారు వరలక్ష్మి, నమ్మి రమణ, సన్యాసిరావు, ఎస్. అప్పారావు వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు భీష్మ ఏకాదశి సందర్భంగా

# రత్నగిరి పై ప్రత్యేక ఏర్పాట్లు



అన్నవరం (విజయభాను న్యూస్) : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం లో నేడు(శనివారం) భీష్మ ఏకాదశి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి వ్రతములు నిర్వహించుకొనుటకు మరియు దర్శనముల కొరకు విచ్చేయు సందర్భముగా, భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయవలసిందిగా సిబ్బందికి పలు సూచనలు మరియు కోవిడ్-19 కారణంగా కొండపైన అన్న ప్రసాదం నిలుపుదల చేసిన కారణంగా పిల్లలకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా నేడు ఉదయం 7.00 గంటల నుండి పాలు మరియు బిస్కెట్స్ ఉచితంగా పంపిణీ చేయ వలసినదిగా సంబందిత విభాగపు అధికారులను దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు ఆదేశించారు.

# విఆర్ఎల దీక్షలకు బహుజన ఐక్య వేదిక మద్దతు



మాట్లాడుతున్న నాగరాజు

గొలుగొండ (విజయభాను న్యూస్) : విఆర్ఎల రిలే నిరాహార దీక్షలకు బహుజన ఐక్య వేదిక అధ్యక్షుడు బొట్టా నాగరాజు సంఘీభావం తెలిపారు. క్షేత్ర స్థాయిలో అధికారులకు, ప్రజలకు ఎంతగానో సహాయపడే విఆర్ఎలు సమాజానికి ఎంతో సహకారంగా 24 గంటలు అందుబాటులో ఉండే ఉద్యోగులు అని, వారికి సమాజంలో గౌరవం గా బతకడానికి వేతనం ఇప్పుడు ఇచ్చే 10వేలకు బదులు 21000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే విఆర్ఎల అపరిష్కృత సమస్యలన్నీ సకాలంలో పరిష్కరించాలని లేని యెడల వారు చేస్తున్న ఎలాంటి పోరాటానికి అయినా బహుజన ఐక్య వేదిక అండగా ఉంటుందని తెలియజేశారు.

ఈ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అందరి ఉద్యోగులకు పిఆర్సి అమలు చేసి ఈ నెల ఒకటో తేదీన జీతాలు వేసిందని, అలాగే వీరికి కూడా జీతాలు పెంచాల్సి ఉందని లేని యెడల ప్రభుత్వం వీరి శ్రమను దోపిడీ చేస్తున్నట్లుగా భావించాల్సి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర, చిట్టియ్య మాస్టారు పాల్గొన్నారు

## పారిశ్రామిక ప్రాంతంలో కోవిడ్ పై అవగాహన



ములగాడ (విజయభాను న్యూస్): గత రెండు రోజులుగా సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథక వలంటీర్లు, కోవిడ్ పై పారిశ్రామిక ప్రాంతంలో ప్రజలకు అవగాహన కలిస్తున్నారు. చేతులను శుభ్రంగా ఉంచు కోవాలని, మాస్క్ ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, వాక్సిన్ రెండు డోసులు ప్రతి ఒక్కరు వేయించు కోవాలని ప్రచారం చేసారు. అంబేద్కర్ కాలని, టిడిపి కోలనీ, పవన పుత్ర నగర్, ఇందిరా కాలనీ-2 , అశోక్ నగర్, ఎక్స్-సర్వీస్ మెన్ కాలనీ, క్రాంతి నగర్, త్రినాధ పురంలో మంగళవారం అవగాహన కార్యక్రమం చేపట్టారు. జాతీయ సేవా పథక వలంటీర్లు వసంత లక్ష్మి, అలేఖ్య, సిరి, కావ్య, నవ్య, తనూష, లావణ్య, శ్రీ వేణి, రోషన్ భేగం ఈ అవగాహన కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. అంజేద్కర్ కాలనీ పరిసర ప్రాంతాలలో సామాజిక కార్యకర్త ఉడతా రామారావు, త్రినాధపురం లో 62 భల్ల లక్ష్మణ రావు వలంటీర్లకు సహకారాన్ని అందించారు. వీరందరిని జాతీయ సేవా పథక జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి, సీనియర్ అధికారి, చైతన్య కార్యక్రమ లీడర్ వై.అనసూయ దేవి అభినందించారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో నిస్వార్ధంగా విధులు నిర్వహించాలని జివియంసి 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో నిస్వార్ధంగా విధులు నిర్వహించాలని జీవీఎంసీ 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు అన్నారు. వార్డులో ఇటీవల భర్తీ చేసిన 11 వాలంటరీ పోస్టులలో నియమితులై వున్న వాలంటీర్లకు విల్లూరి భాస్కర రావు చేతులమీదుగా నియామక పత్రాలను అయన కార్యాలయంలో శుక్రవారం అందచేశారు.ఈ సందర్భంగా విల్లూరి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మానసపుత్రికలైన సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థలవల్ల ప్రజలకు నిష్పక్షపాతంగా పారదర్శకమైన పాలన అందుతోందని కొనియాడారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు అందరికీ నిస్వార్ధంగా, పారదర్శకంగా అంద చేసేలా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సహచర కార్పొరేటర్లు వూరుకుటి నారాయణ రావు,బిపిన్ జైన్,వార్డ్ వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దినపత్రికల జర్నలిస్టులపై చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరోధించండి

- పత్రికల జర్నలిస్టులపై కొందరి అధికారుల తీరు గర్హనీయం - అక్రిడిటేషన్ జర్నలిస్టులకు ప్రామాణికం కాదు
- సమాచార సేకరణకు పత్రికల యాజమాన్యాలు ఇచ్చేదే ఐడీ కార్డు
- వారిని జర్నలిస్టులు కాదని చెప్పడం సుప్రీం కోర్టు తీర్పును ధిక్కరించినట్లే
- దినపత్రికల జర్నలిస్టులపై వివక్ష తగదు - నెల్లూరు జిల్లా దినపత్రికల ఎడిటర్స్ ఐక్య వేదిక వెల్లడి
- జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీడీ ఐ అండ్ పీఆర్ లకు వినతి పత్రాలు అందజేత
- సానుకూలంగా స్పందించిన అధికారులు.. చర్యలు తీసుకుంటామని హామీ



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు (విజయభాను న్యూస్): జిల్లా లో దినపత్రికలకు సంబంధించిన జర్నలిస్టులపై కొందరు జర్నలిస్టులు, అధికారులు చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరోధించాలని నెల్లూరు జిల్లా దినపత్రికల ఎడిటర్స్ ఐక్య వేదిక డిమాండ్ చేశారు. ఇటీవల ఆత్మకూరు కేంద్రంగా కొందరు జర్నలిస్టులు అత్యుత్సాహంతో మండలాలకు వెళ్లి అక్రిడిటేషన్ ఉన్న వారు మాత్రమే జర్నలిస్టులు అని మిగిలిన వారు జర్నలిస్టులు కాదని చేస్తున్న దుష్ప్రచారాన్ని వారు ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించారు. ఇటువంటి తప్పుడు ప్రచారాన్ని క్షేత్ర స్థాయిలో నివారించాలని కోరురూ శుక్రవారం జిల్లా కలెక్టర్ కే.వీ.ఎన్. చక్రధర్ బాబు, జిల్లా ఎస్పీ విజయరావు, సమాచార, పౌర సంబంధాల శాఖ డీడీ ఎం. వెంకటేశ్వర ప్రసాద్ లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అధికారులు, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎడిటర్స్ మాట్లాడుతూ. కొందరి జర్నలిస్టుల, అధికారుల ప్రవర్తన బాధాకరం అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి దినపత్రికలు నడుపుకోవడానికి అనుమతులు తీసుకుని పత్రికలు నిర్వహించు కుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు తమ దినపత్రికల జర్నలిస్టుల మీద ఎటువంటి ఆరోపణలు రాలేదని స్పష్టం చేశారు. స్థానిక దినపత్రికలకు ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనల ప్రకారం మొదటి విడతగా రెండు అక్రిడిటేషన్లు ఇచ్చిన నేపథ్యంలో సంపాదకునికి ఒకటి, బ్యూరో ఇన్చార్జ్ కు ఒకటి ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. మున్సిపాలిటీలు, మండలాలలో పనిచేస్తున్న విలేకర్లకు సంస్థ ఐడీ కార్డును మంజూరు చేశామన్నారు. కానీ ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని కొందరు అధికారులు ఇటీవల కాలంలో దినపత్రికల జర్నలిస్టుల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. ఆత్మకూరు మండల సమావేశంలో ఒక మండల అధికారి, అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులు మాత్రమే ఉండాలని, మిగిలిన వారు బయటకు వెళ్లాలని చెప్పారని, మరో అధికారి ఏకంగా నియోజకవర్గ పరిధిలోని అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టుల జాబితాను ఒక వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేయడం బాధాకరం అన్నారు. ఇటువంటి పరిస్థితులు మరళా పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని, విజ్ఞప్తి చేశారు. మరోసారి అక్రిడిటేషన్, నాన్ అక్రిడిటేషన్ అనే విధంగా ప్రచారం చేయవద్దని, ఇది అంతర్గత విభేధాలకు దారి తీస్తుందని నెల్లూరు జిల్లా దినపత్రికల ఎడిటర్స్ ఐక్య వేదిక నేతలు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో దిన పత్రిక ల ఎడిటర్లు వల్లూరు ప్రసాద్ కుమార్ (అంతిమ తీర్పు), ఉడతా రామకృష్ణ (సదా మీకోసం), శాఖమూరి శ్రీనివాసులు (అభయం), షేక్. గౌస్ భాష (సింహపురి టుడే), ఉడతా శరత్ యాదవ్ (షోకాజ్), షేక్. రఫీ (చేయూత), మల్లు రాజేంద్ర ప్రసాద్ (నిజమైన నేస్తం), శేష గిరి (ఇది నిజం), సోలా ప్రసాద్ (లైఫ్ లైన్ పారడైజ్), పెన్నా తీరం ప్రతిక తరపున డి.వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన వైసీపీ యువ నాయకుడు

## క్రీడల వలన శరీర ధారుడ్యం, మానసిక ప్రశాంతత కలుగుతుంది : పల్లా కృష్ణ



సబ్బవరం (విజయభాను న్యూస్) : కీడల వలన శరీర దారుడ్యం మానసిక ప్రశాంతత కలుగుతుందని వైసీపీ యువనాయకుడు పల్లా కృష్ణ పేర్కొన్నారు మండల కేంద్రంలో వెలసిన దుర్గాదేవి తీర్థమహోత్సవం సందర్భంగా మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను వైసీపీ నాయకుడు పల్లా కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని శు క్రవారం క్రికెట్ టోర్నమెంట్ ను గోపాల్ నగర్ లోప్రారంభించారు ఈ సందర్భంగా పల్లా కృష్ణ మాట్లాడుతూ క్రీడల వలన శరీర ధారుఢ్యం మానసిక ప్రశాంతత కలగుతుందని అంతేకాకుండా పోటీతత్వం పెరుగుతుందని క్రీడనుద్దేసించి ప్రసంగించారు ఈ క్రీడలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 20వేలు ఆర్థిక సహాయంగా వైసీపీ నాయకుడు పల్లా కృష్ణ అందిస్తున్నారు 2వ బహుమతిగా రోమాల చంద్రశేఖర్ 10వేల రూపాయలు కమిటీ వారి చేతుల మీదుగా అందిస్తున్నారు ఈ టోర్నమెంట్ కి ఆర్థిక సహాయం అందిస్తున్నవారు బర్ల రమణ,గెడ్డం రమేష్,జి శ్రీకాంత్,%ఎ%. రవి,మురళి బ్రదర్స్,పల్లా లోవరాజ్, బి.గంగు నాయుడు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్ నాయుడు,పల్లా కృష్ణ,కోరాడ శ్రీనివాసరావు, రోమాల చంద్రశేఖర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా భగుళాముఖి అమ్మవారు

# శివాలయం నిర్మాణానికి శంకుస్థాపన



గాజువాక (విజయభాను న్యూస్) : జీవీఎంసీ 72వ వార్డు చిన్నగంట్యాడ త్రిశక్తి అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో 72వ వార్డు ఇంచార్జ్ సిరట్ల శ్రీనివాస్ (వాసు), శతకమలా దంపతులు, గుత్తుల నాగ వరప్రసాద్, సత్య భారతి దంపతు లచే నూతనంగా నిర్మించబడుతున్న భగుళాముఖి అమ్మవారు, శివాలయం దేవాల యాలను గాజువాక వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ వంశీ రెడ్డి, ప్రముఖ సినీ ఆర్టిస్ట్ ప్రసన్న కుమార్ లచే వైభవంగా శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి త్రిశక్తి దేవాలయం కమిటీ సభ్యులు, త్రిశక్తి భజన మండలి సభ్యులు, 72వ వార్డు వైఎస్ఆర్ పార్టీ నాయకులు, చుట్టుపక్కల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టోకురు సర్పంచ్ గా గెమ్మేల నర్సన్న ప్రమాణ స్వీకారం



**టోకురు సర్పంచ్ గా భాద్యతలు స్వీకరించిన ఉపాధ్యక్షులు గెమ్మెల నరసన్న,**

అనంతగిరి (విజయభాను న్యూస్) : టోకురు గ్రామపంచాయితి సర్పంచ్ కిల్లో మోసియా హత్యకేసు పై నిందితుడుగా రిమాండ్లో ఉండడం తో గ్రామ పంచాయితీ కార్యకలాపాలు అంతరాయం ఏర్పడకుండ జిల్లా విద్యాశాఖాధికారి అదేశాలమేరకు ఉపసర్పంచ్ గెమ్మేల నర్సన్న ను శుక్రవారం పంచాయితీ కార్యదర్శి లక్ష్మీ ప్రమాణ స్వీకారం చేయించి భాద్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయితీ పెద్దలు పంచాయితీ వార్డ్ సభ్యులు సచివాలయసిబ్బందిలు గ్రామ వాలంటైర్లు పుష్పగుచ్చాలతో అభినందించగ మండల స్థాయి టీడీపీ నాయకులు టోకురు ఎంపీటీసీ సారా రత్నకుమారి జోగులు,అప్పారావు సర్పంచ్ బొర్రా,ఎస్ రాంబాబు,అడ్వకేట్ సమర్ధి దొన్ను సారా దొన్ను కె చంద్రరావు కృష్ణ తదితరులు కలిసి నూతనంగా భాద్యతలు తీసుకున్న సర్పంచ్ కు ఘనంఘశాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమలో భాగంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ సర్పంచ్ మోసియా నిందుతుడుగా రిమాండ్ కి వెళ్లడం అత్యంత బాధాకరంగా ఉందని ఇలాంటి పరిస్థితిలో సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టడం బాధగా ఉన్నపటికీ జిల్లా పంచాయితీ అధికారి ఆదేశాల ప్రకారం భాద్యతలు చేపట్టక తప్పలేదని వ్యాఖ్యానించారు. పంచాయితీ అభివృద్ధికి అహర్నిశలు కష్టబడ తానని అన్నారు.ఈ కార్యక్రంలో సీపీఎం నాయకులు దేవన్న వి ఆర్వో సి హెచ్ రేజేశ్వరి వి ఆర్ ఏ అమ్మలు నరాజి దొన్ను వైఎస్ ఆర్ నాయకులు కళరాజు చిన్నయ్య రాజు జి పంచాయితీ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో ఇమ్రాన్ ను అరెస్టు చేయాలి

## - విశాఖ పార్లమెంటరీ టీడీపీ అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు డిమాండ్



గాజువాక : (విజయభాను న్యూస్) : ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో గాజువాక కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్ ను అరెస్టు చెయ్యాలని విశాఖ పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేసారు. టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ శృతిమించుతున్న 66వ వార్డు వైసీపీ కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ ఆగడాలు. నిత్యం ఏదో ఒక వివాదాలు, ,భూ కబ్జాలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి గాజువాక లో ఒక్క ఇమ్రాన్ మాత్రమే నని తాజాగా శ్రీనగర్ ప్రాంతానికి చెందిన కట్టా ఆనంద్ అనే దళిత యువకుడి పై 66వ వార్డు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి పిలిపించుకుని విచక్షణారహితంగా దాడి చేయ డం తో కార్యాలయం మొత్తం రక్తమడుగులో నిండి పోయిందని ఆరోపణలు వ్యక్తం చేసారు. దళిత నా కొడకా నా కారుకే అడ్డు వస్తావా అంటూ బుతుపురాణం మొదలు పెట్టి ఆనంద్ పై దాడి చేసిన ఇమ్రాన్ మీద ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు అయ్యి ఇన్ని రోజులు గడుస్తున్నా ఇంకా అరెస్ట్ చెయ్యలేదని మండిపడ్డారు.

అధికారులు, ఎమ్మెల్యే ల అండతో తప్పించుకుని తిరుగు తున్న ఇమ్రాన్ దళిత యువకుడిని అక్రమ కేసుల్లో ఇరికించి రిమాండ్ కు పంపించడంలో ఇమ్రాన్ హస్తం ఉందని ఆరోపించారు. వైసీపీ పార్టీలో ఉన్న దళిత సోదరులు ఇమ్రాన్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేసేలా ఒత్తిడి చెయ్యాలని కోరారు.

అక్రమ కేసుల్లో ఇరుక్కున్న దళిత యువకుడిని బెయిల్ వచ్చేలా చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ టి.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు ఎస్.రతన్ కాంత్,గాజువాక టి.ఎన్.టి.యూ.సి అధికార ప్రతినిధి అరుగుల మణికుమార్ పాల్గొన్నారు.

# అప్పన్న ను దర్శించుకున్న ఆలయ అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతి రాజు





సింహాచలం (విజయభాను న్యూస్) : శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారిని శుక్రవారం నాడు ఆలయ అనువంశిక ధర్మకర్త శ్రీ అశోక్ గజపతి రాజు దర్శించుకున్నారు. సింహగిరి కి చేరుకున్న ఆయనకు ఆలయ ఈఓ ఎం వి సూర్య కళ అధికారులు సంప్రదాయ బద్దంగా స్వాగతం పలుకగా అంతరాలయంలో పూజలు అనంతరం కప్పస్థంబ ఆలింగనం లక్ష్మీ అమ్మవారి దర్శనం చేసుకోగా వీరికి వైదికులు బేడా మండపంలో వేద ఆశీర్వచనం పలుకగా ఆలయ ఈఓ వీరికి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# మహిళలు శక్తివంతమైన ఆయుధాలు లాంటివాళ్ళు

## హెచ్ఆర్ఎసిఎ జిల్లా అధ్యక్షురాలు కె.కృష్ణ కుమారి



అనంతగిరి (విజయభాను న్యూస్) ప్రపంచంలో మహిళలు శక్తివంతమైన ఆయుధాలు లాంటి వాళ్లని మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర ఏజెన్సీ కమిటీ మరియు విశాఖ జిల్లా అధ్యక్షురాలు కె కృష్ణకుమారి అన్నారు. శుక్రవారం విశాఖ ఏజెన్సీ పర్యటనలో భాగంగా అనంతగిరి మండలం కు చెందిన కొత్తూరు కెజిబివిసీ సందర్శించి పిల్లలతో కాసేపు మాట్లాడి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపం చంలో మహిళలు శక్తివంతమైన ఆయు ధాలు ఇలాంటి వాళ్ళని చెప్పారు. నేటి సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు ముందుంటున్నారు. అలాగే విద్యార్థినిలు చదువులో ఉన్నత స్థాయిని చేరుకొని బంగారు భవిష్యత్తును పొందాలని ఆకాంక్షించారు. కన్న తల్లిదండ్రులకు పుట్టి పెరిగిన గ్రామానికి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎస్ రమాదేవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలి



అచ్యుతాపురం (విజయభాను న్యూస్ ) : విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి కూండ్రపు సోము నాయుడు, విఆర్ఎల సంఘం అధ్యక్షుడు గాలి పరదేశినాయుడు డిమాండ్ చేశారు.

శుక్రవారం తహశీల్దార్ కార్యలయం ఎదుట విఆర్ఎలు తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటి పిలుపు మేరకు తహశీల్దార్ కు వినతిపత్రం అందించి దీక్ష చేపట్టారు. కనీసవేతనం 21 వేలు ఇవ్వాలన్నారు.

ఈ కార్యక్రమంలో కట్టా వెంకటరమణ , మహలక్ష్మి , శ్రీను , వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

# గిరిజన సంఘం ఆధ్వర్యంలో భాష వాలింటిర్ల పై

## లాఠీచార్జి ఆరెస్టుపై నిరసనగా రాస్తారోకో



అనంతగిరి (విజయభాను న్యూస్) :ఈ సందర్భంగా అనంతగిరి జడ్పీటీసీ దీసరి. గంగరాజుమాట్లాడుతూ విశాఖ ఏజెన్సీలో గత కొన్ని సంవత్సరాలుగా మాతృ భాషా విద్యా వాలంటీర్లుపనిచేస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో వారిని రెన్యువల్ చేయకపోవడంతో గిరిజన విద్యార్థులకు మాతృభాషలో విద్య అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత నాలుగు నెలల నుండి తమను రెన్యువల్ చేయాలని వివిధ రూపాల్లో తమ నిరసనలను తెలియజేస్తున్న విషయం తమకు విధితమే. మీ సమస్యలను వీల్కెనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తామని పాడేరు ఐటిడిఎ కార్యాలయం వద్ద తమరు హామీనిచ్చారు. కానీ నేటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు.పశ్చిమ గోదావరి జిల్లా కె.ఆర్.పురం ఐటిడిఎ పరిధిలో 101 మందిని, శ్రీకాకుళం జిల్లా సీతంపేట ఐటిడిఎ పరిధిలో 150 మంది భాష విద్యా వాలంటీర్లను రెన్యువల్ చేస్తూ అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. కాని విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న భాష వాలంటీర్లను నేటికీ రెన్యువల్ చేయలేదు. వీరికి సంబంధించి సర్వశిక్షా అభియాన్ వద్ద నిధులు ఉన్నాయి. తమరు జోక్యం చేసుకొని మాతృ భాషా విద్యా వాలంటీర్లను రెన్యువల్ చేయాలని కోరుతున్నాము. గిరిజన విద్యార్థులకు స్థానిక మాతృభాషలో 1 నుండి 5వ తరగతి వరకు విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మాతృభాష వాలంటీర్లను నియ మించింది. విశాఖ ఏజెన్సీలో సుమారు 708 మంది మాతృభాష విద్యావాలంటీర్లు పనిచేస్తున్నారు. కాని ఈ ఏడాది వారిని కొనసాగించకపోవడంతో తెలుగు మీడియం పాఠశాలల్లో కొత్తగా చేరిన కువి, కోదు, ఆదివాసీ, ఒరియా వంటి భాషలకు చెందిన 1 నుండి 5 తరగతుల విద్యార్థులు తెలుగు భాష అర్థం కాక విద్యను అభ్యసించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులకు సైతం కష్టతరంగా మారుతుంది. అలాంటి పరిస్థితుల్లో విద్యార్థులకు వారి మాతృభాషలో అనువదిస్తే తప్ప అర్థం కాని పరిస్థితి. దీనితో బాల్య వయస్సులోనే గిరిజన విద్యార్థులు చదువుకు దూరమయ్యే ప్రమాదం వుంది. భాష వాలంటీర్లును ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకాలు జరిపారు. ప్రతి ఏడాది రెన్యువల్స్ చేయకపోతే ఇప్పుడు పనిచేస్తున్న వారు నిరుద్యోగులుగా మారే ప్రమాదం వుంటుంది. విద్యార్థులకు కూడా తీవ్ర నష్టం కలుగుతుంది.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం ఉపాధ్యక్షుడు జన్ని. సుబ్బారావు, గెమ్మెల. దేవన్న, కిల్లో. స్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ శారదాపీఠం అంటే రాజశ్యామల సన్నిధి

- ఐదు రోజులపాటు సాగిన వేడుకలు
- రాజశ్యామల యాగానికి మహా పూర్ణాహుతి
- రాజ శ్యామల ఆరాధనా పూర్వకంగా వార్షికోత్సవాలు విజయవంతంగా ముగిసాయి
- రాజశ్యామల యాగ ఫలితం తెలుగు రాష్ట్రాలపై ఉండాలి
- అనారోగ్య సమస్యలు తీరాలని, పంటలు బాగా పండాలని అమ్మవారిని ప్రార్థించా
- రాజశ్యామల తంత్రం తెలిసిన ఏకైక పీఠం విశాఖ శారదాపీఠం
- రాజశ్యామల అమ్మవారికి నిత్య ఆరాధన మా పీఠంలోనే ఉంది



విశేష హోమాల్లో పాల్గొన్న పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర, టీటీడీ ఈఓ జవహర్ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి సతీమణి స్వర్ణలత

విశాఖపట్నం/పెందుర్తి (విజయభాను న్యూస్): భారతావనిలో జగన్మాత రాజశ్యామల అమ్మవారిని ఉపాసనా దేవతగా ఆరాధిస్తున్న ఏకైక పీఠం విశాఖ శ్రీ శారదాపీఠమని ఆ పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు తెలిపారు. అందుకే విశాఖ శ్రీ శారదాపీఠం అంటే రాజశ్యామల సన్నిధిగా పేరుబడిందని వివరించారు. ఈనెల 7వ తేదీన ప్రారంభమైన పీఠం వార్షిక మహోత్సవాలు శుక్రవారం ముగిసాయి. ఈ ఉత్సవాల్లో దేశ రక్షణ కోసం ఐదు రోజులపాటు రాజశ్యామల యాగాన్ని నిర్వహించారు. యాగం మహా పూర్ణాహుతి సందర్భంగా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి మాట్లాడుతు యావత్ భారతదేశంలోనే రాజశ్యామల తంత్రం గురించి ఎవరికీ పూర్తిగా తెలియని పరిస్థితి ఉండేదన్నారు. విశాఖ శ్రీ శారదాపీఠం కృషితో అమ్మవారిని కొలిచేందుకు అవసరమైన పూజా విధానాలు వెలుగులోకొచ్చాయని తెలిపారు. ప్రస్తుతం రాజశ్యామల అమ్మవారి నిత్య ఆరాధన జరుగుతున్న పీఠం విశాఖ శ్రీ శారదాపీఠమేనని స్పష్టం చేసారు. రాజశ్యామలా ఆరాధనా పూర్వకంగా పీఠం వార్షిక మహోత్సవాలు నిర్వహించామన్నారు. ఈ ఉత్సవాల్లో అమ్మవారి అంగ దేవతల పేరిట విశేష హోమాలు నిర్వహించామని తెలిపారు. యాగ ఫలితాలు తెలుగు రాష్ట్రాలపై ఉండాలని ప్రార్థించానని వివరించారు. అన్ని వర్గాలకు మేలు జరగాలని, పాడి పంటలతో తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని, అనారోగ్య పరిస్థితులు పోవాలని కోరుకున్నట్లు స్వరూపానందేంద్ర స్వామి చెప్పారు.

**శాస్త్రోక్తంగా రాజశ్యామల యాగం పూర్ణాహుతి**

ఐదు రోజులపాటు నిర్వహించిన రాజశ్యామల యాగం పూర్ణాహుతితో విశాఖ శ్రీ శారదాపీఠం వార్షికోత్సవాలు ముగిసాయి. ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి ఉత్సవాలను పర్యవేక్షించారు. పూర్ణాహుతి అనంతరం యాగంలో ఉంచిన కలశాలతో అమ్మవారి ఆలయంలో కుంభాభిషేకం నిర్వహించారు. రాజశ్యామల ఉపాసన సంపూర్ణంగా తెలిసిన పండితులు సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా యాగం నిర్వహించారు. స్వాహాకారాలతో పీఠం ప్రాంగణం మార్మోగింది. పూర్ణాహుతిలో సుగంధ ద్రవ్యాలను సమర్పించారు. నిష్టతో యాగంలో పాల్గొన్న పండితులను పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు అభినందించారు. వార్షికోత్సవాలు ముగింపు కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జవహర్ రెడ్డి,టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి సతీమణి స్వర్ణలత హాజరయ్యారు.



రాజశ్యామల యాగం సందర్భంగా యాగశాలలో అమ్మవారికి హారతులిస్తున్న పీఠాధిపతులు

## యాగ జ్వాలలో అద్భుతం "ఓంకారం"



విశాఖ శ్రీ శారదాపీఠం వార్షిక మహోత్సవాల సందర్భంగా ఐదు రోజులపాటు నిర్వహించిన రాజశ్యామల యాగంలో అద్భుతం చోటు చేసుకుంది. పూర్ణాహుతి సమయంలో రేగిన యాగ జ్వాలలో ఓంకారం దర్శనమిచ్చింది. ఈ అద్భుత దృశ్యం స్థానికుల కెమెరాకు చిక్కింది. యజ్ఞ యాగాదులు నిర్వహిస్తున్నపుడు ఇలాంటి అద్భుతాలు అరుదుగా చోటు చేసుకుంటాయి.















పీఠం ప్రాంగణంలోని దేవతామూర్తుల విగ్రహాలపై కుంభాభిషేకం జలాలను చల్లుతున్న ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు.





రాజశ్యామల యాగం పూర్ణాహుతి అనంతరం అమ్మవారి ఆలయంలో నిర్వహించిన కుంభాభిషేకం. హారతులిస్తున్న పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com